అర్హులందరికీ రేషన్ కార్డులు ఇస్తాం

- ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

మూసాపేట, జనవరి 5 : అర్హులందరికీ రేషన్ కార్డులను పంపిణీ చేస్తామని ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని నిజాలపూర్‌లో ప్రజాపాలన కార్యక్రమంలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని ఆయన పేర్కొన్నారు. పేదలను ఆదుకోవాలని ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యక్రమంలో తాసీల్దార్ బ్రహ్మంగౌడ్, ఎంపీడీవో స్వరూప, సర్పంచ్ గడ్డం సత్యమ్మ, ఎంపీటీసీ గోవర్ధన్, పంచాయతీ కార్యదర్శి సురేశ్‌కుమార్ పాల్గొన్నారు.

మూసాపేట : నిజాలపూర్‌లో దరఖాస్తులను స్వీకరిస్తున్న ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

సబ్ రోడ్డు ఏర్పాటు చేయాలి

దేవరకద్ర, జనవరి 5 : నియోజకవర్గ కేంద్రంలోని ఆర్వోబీకి ఇరువైపులా సబ్ రోడ్డును ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి ఆర్‌అండ్‌బీ అధికారులకు సూచించారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే ఆర్టీసీ, ఆర్‌అండ్‌బీ అధికారులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో అయన మాట్లాడుతూ మండల కేంద్రంలో ఆర్వోబీ నిర్మాణం చేపట్టి సబ్ రోడ్డులు నిర్మాణం చేయకపోవడంతో ఆర్టీసీ బస్సులు బస్టాండ్‌లోకి రాకపోవడం వల్ల ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఆర్వోబీకి ఇరువైపులా సబ్‌రోడ్డు నిర్మాణం చేపటేందుకు ప్రణాళికలపై చర్చించారు. ప్లైఓవరుపై నుంచి బస్సులు దిగి అక్కడి నుంచి నేరుగా బస్టాండ్‌లోకి ప్రతి బస్సు వచ్చే విధంగా ఆర్టీసీ అధికారులు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. అనంతరం ఎమ్మెల్యే, అధికారులు, నాయకులు ప్లైఓవరు వద్ద బస్సు వెళ్లే రోడ్డును పరిశీలించారు. తర్వాత ప్లైఓవర్‌కు సబ్ రోడ్డు నిర్మాణం చేపడుతామని ఆర్‌అండ్‌బీ అధికారులు ఎమ్మెల్యేకు సూచించారు. కార్యక్రమంలో మహబూబ్‌నగర్ ఆర్టీసీ డీపో మేనేజర్ సుజాత, ఆర్‌అండ్‌బీ అధికారులు, నాయకులు ఉన్నారు.

సమయపాలన పాటించాలి

భూత్పూర్, జనవరి 5 : ప్రభుత్వ పాఠశాలల్లో విధులను నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు తప్పనిసరిగా సమయపాలన పాటించాలని ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి కోరారు. శుక్రవారం స్థానిక జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో పీఆర్టీయూ(టీఎస్) 2024 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో ఎంతో పవిత్రమైన వృత్తి ఉపాధ్యాయ వృత్తి, పేద విద్యార్థుల ఉన్నతికోసం సమయ పాలనను పాటించాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో పీర్టీయూ జిల్లా అధ్యక్షుడు రఘురాంరెడ్డి, యాదయ్య, సత్తూర్ బాలరాజుగౌడ్, జీహెచ్ఎం ఆనందమ్మ ఉపాధ్యాయ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

డాటా ఎంట్రీ పకడ్బందీగా చేపట్టాలి

- మహబూబ్‌నగర్ కలెక్టర్ రవినాయక్


డాటా ఎంట్రీ ఆపరేటర్లతో మాట్లాడుతున్న కలెక్టర్ రవినాయక్

మహబూబ్‌నగర్, జవవరి 5 : ప్రజాపాలన ద్వారా స్వీకరించిన దరఖాస్తులన్నింటినీ ఆన్‌లైన్‌లో సమగ్ర వివరాలతో పొందుపర్చాలని డేటా ఎంట్రీ ఆపరేటర్లను కలెక్టర్ రవినాయక్ ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో డాటా ఎంట్రీ ఆపరేటర్లతో ఏర్పాటు చేసిన శిక్షణ సమావేశంలో మాట్లాడారు. ఆరు గ్యారెంటీ పథకాల కోసం తీసుకున్న ప్రతిఒక్కరి దరఖాస్తును ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. తప్పులు లేకుండా జాగ్రత్తగా వివరాలు నమోదు చేయాలని, ఎలాంటి సందేహాలు వచ్చిన నివృత్తి చేసుకోవాలని సూచించారు. అవసరమైన కంప్యూటర్లు, ఇతర సౌకర్యాలను ఏర్పాటు చేస్తామని, డాటా ఎంట్రీ చేస్తున్న సమయంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి, కౌంటర్ల ఇన్‌చార్జీలు ఎవరో ఒకరు డాటాను నమోదు చే సేందుకు సహకరిస్తారన్నారు. దరఖాస్తులను పూర్తి పారదర్శకంగా ఎంట్రీ చేయడంలో డెటా ఎంట్రీ ఆపరేటర్లపైనే ఎక్కువ బాధ్యత ఉంటుందని తెలిపారు. జిల్లాలో స్వీకరించిన దరఖాస్తులన్నింటినీ ఆన్‌లైన్‌లో పొందుపర్చేందుకు 46 బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఒక్కో బృందానికి ఒక్కో లాగిన్ ఇవ్వడం జరుగుతుందన్నారు. శుక్రవారం నుంచే ఒక్కో డాటా ఎంట్రీ ఆపరేటర్ కనీసం 5 దరఖాస్తుల డేటా ఎంటర్ చేయాలని, దీవల్ల ఎంట్రీలో ఏవైనా సమస్యలుంటే పరిష్కరించుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. దరఖాస్తు ఫారాలు ఎట్టి పరిస్థితుల్లోనూ బయటకు వెళ్లకూడదని, సంబంధిత కార్యాలయంలోనే ఎంట్రీ చేయాలని చెప్పారు.

సమావేశం లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్. మోహన్‌రావు, ఆర్డీవో అనిల్‌కుమార్, ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

యువతి అదృశ్యం

మహ్మదాబాద్, జనవరి 5 : కాలేజీకి వెళ్లిన విద్యార్థిని అదృశ్యమైన సంఘటన మండలంలోని చౌదర్‌పల్లిలో చోటుచేసుకున్నట్లు ఎస్సై సురేశ్ తెలిపారు. పోలీసులు తెలిపిన కథనం ప్రకారం.. చౌదర్‌పల్లికి చెందిన యువతి ఈనెల 4వ తేదీన మహబూబ్‌నగర్ ఎంవీఎస్ ప్రభుత్వ కళాశాలకు వెళ్లింది. సాయంత్రం 4గంటలకు తన మేనత్తకు ఫోన్ చేసి హైదరాబాద్ వెళ్తున్నట్లు చెప్పింది. అప్పటి నుంచి ఎంత వెతికినా ఆచూకీ లభించలేదన్నారు. శుక్రవారం యువతి తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

విద్యార్థి ఆకస్మిక మృతి

ధన్వాడ, జనవరి 5 : మండలంలోని కొండాపూర్ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో ప్రమాదవశాత్తు పదో తరగతి విద్యార్థి శ్రీకాంత్(15) శుక్రవారం పాఠశాల మూడో అంతస్తు నుంచి వస్తూ కిందపడి ఆకస్మికంగా మృతిచెందినట్లు ప్రిన్సిపాల్ రాజారాం తెలిపారు. విద్యార్థి కిందపడగానే నారాయణపేట ప్రభుత్వ దవాఖానకు తరలించగా, అప్పటికే మృతిచెందినట్లు డాక్టర్లు తెలిపారన్నారు. శ్రీకాంత్ మృతికి గెండెపోటు కారణం అయ్యుండొచ్చని భావిస్తున్నారు.

కరోనాపై అప్రమత్తంగా ఉండాలి

ఊట్కూర్, జనవరి 5 : కరోనా పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉంటూ బయటికి వెళ్లే సమయంలో విధిగా మాస్కులు ధరించాలని జిల్లా మలేరియా అధికారి డాక్టర్ రాఘవేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన స్థానిక గుంతల్ వీధిలో పర్యటించి కరోనా బారిన పడిన మహిళతోపాటు వారి కుటుంబ సభ్యులకు పలు సూచనలు చేశారు.

పుస్తకాల పంపిణీ

నారాయణపేట టౌన్, జనవరి 5 : విద్యార్థులు కష్టపడి చదివి అనుకున్న లక్ష్యాలు సాధించాలని లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ హరినారాయణ భట్టడ్ అన్నారు. పట్టణంలోని వారియర్స్ డిఫెన్స్ అకాడమీలో పోటీ పరీక్షలకు శిక్షణ పొందుతున్న విద్యార్థులకు పుస్తకాలను పంపిణీ చేశారు.

జాతీయస్థాయి స్కూల్‌గేమ్స్‌కు విద్యార్థి ఎంపిక

జడ్చర్ల టౌన్, జనవరి 5 : ఈనెల 10 నుంచి 15వ తేదీ వరకు రాజస్థాన్‌లోని బికనీర్ జిల్లాలో నిర్వహించనున్న సాఫ్ట్‌బాల్ అండర్-17 జాతీయస్థాయి స్కూల్ గేమ్స్‌కు జడ్చర్ల మండలం పెద్దఆదిరాల జెడ్పీహై స్కూల్ విద్యార్థి రాంచరణ్ ఎంపికైనట్లు హెచ్ఎం మల్లయ్య తెలిపారు. పదో తరగతి చదువుతున్న రాంచరణ్ ఇటీవల జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. కార్యక్రమంలో పీఈటీ రఘు, ఆనందం, అనురాధ, నర్సింహులు ఉన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరిస్తాం

- మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

మక్తల్‌అర్బన్, జనవరి 5 : ఉపాధ్యాయ సమస్యలను త్వరగతిన పరిష్కరిస్తామని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. శుక్రవారం మక్తల్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టి కార్యాలయంలో తెలంగాణ ఉపాధ్యాయ సంఘం సభ్యులు మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరిని సన్మానించారు. అదేవిధంగా 2024 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మాట్లాడుతూ ఉపాధ్యాయులకు అన్ని వేళాల్లో అందుబాటులో ఉంటానని, తెలంగాణ ఉపాధ్యాయ సంఘం తరపున అసెంబ్లీలో సమస్యలపై ప్రస్తావిస్తానని తెలిపారు. అదేవిధంగా మక్తల్ నియోజకవర్గంలో అన్ని ప్రభుత్వ పాఠశాలల పటిష్టత కోసం కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో తపస్ రాష్ట్ర నాయకులు బాలరాజు, జిల్లా అధ్యక్షుడు కృష్ణారెడ్డి, కార్యదర్శులు నర్సింహ, రవీందర్, బీంరెడ్డి, రాజ్‌గోపాల్, రాకేశ్, రామ్మోహన్, నాగార్జున, వెంకట్‌రాములు, నర్సింహులు, శిరీష, రమామహేశ్వరీ, శ్వేత ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

ప్రతి గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పించాలి

- నారాయణపేట ఎమ్మెల్యే పర్ణికారెడ్డి

పంచాయతీరాజ్ శాఖ అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పర్ణికారెడ్డి

నారాయణపేట, జనవరి 5 : నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పించాలని ఎమ్మెల్యే పర్ణికారెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని సీవీఆర్ బంగ్లాలో పంచాయతీరాజ్‌శాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి మాట్లాడారు. నియోజకవర్గంలో రోడ్డు సౌకర్యం లేని గ్రామాలు, తండాల జాబితాను సిద్ధం చేసి ఇవ్వాలన్నారు. టెండర్లు పూర్తయ్యి పనులు ప్రారంభం కాని వాటిని రద్దు చేసి కొత్త టెండర్లు పిలవాలన్నారు. మారుమూల ప్రాంతాల నుంచి మండల కేంద్రాలకు తప్పనిసరిగా రోడ్డు సౌకర్యం ఉండాలన్నారు. మరికల్, పల్లెగడ్డ, మాద్వార్‌లో పూర్తయిన పంచాయతీ భవనాలను ప్రారంభానికి సిద్ధం చేయాలన్నారు. గ్రామాల్లో పాత పంచాయతీ భవనాలకు మరమ్మతు చేయించి అంగన్‌వాడీ కేంద్రాలకు వినియోగించాలన్నారు. జిల్లా కేంద్రంలో సేవాలాల్ భవన నిర్మాణానికి సంబంధించి, మరికల్ బస్టాండ్ ఆధునీకరణకు సంబంధించి కొత్త టెండర్‌లు పిలువాలని తెలిపారు. అనంతరం పీఆర్‌టీయూ టీఎస్ రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పీఆర్ ఈఈ హీర్యా, డిప్యూటీ ఈఈ నరేందర్, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

కౌన్సిలర్లను ప్రలోభపెడితే సహించం

- పార్టీ మారితే అనర్హులుగా ప్రకటించాలి
- మున్సిపల్ చైర్మన్ కేసీ నర్సింహులు

మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ కేసీ నర్సింహులు

మహబూబ్‌నగర్ అర్బన్, జనవరి 5 : బీఆర్ఎస్ పార్టీలో గెలుపొంది ఇతర పార్టీకి మారే కౌన్సిలర్లను అనర్హులుగా ప్ర కటించాలని మున్సిపల్ చైర్మన్ కేసీ నర్సింహులు అన్నారు. ఈ మేరకు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. జిల్లా కేంద్రంలోని న్యూటౌన్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో మహబూబ్‌నగర్ మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ చేసిన అభివృద్ధికి ఆకర్షితులై వివిధ పార్టీల నుంచి బీఆర్ఎస్‌లో చేరారన్నారు. ప్రస్తుతం ప్రజల బాగోగులు పట్టించుకోకుండా వ్యక్తిగత అవసరాల కోసం కొందరు కౌన్సిలర్లు ఇతర పార్టీలో చేరేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. మున్సిపల్ చైర్మన్‌పై అవిశ్వాస తీర్మానం పెట్టేందుకు స్థానిక ఎమ్మెల్యే కౌన్సిలర్లకు డబ్బులు ఎరచూపి పార్టీ మారేందుకు ప్రోత్సహిస్తున్నారని ఆరోపించారు. సమావేశంలో డీసీసీబీ చైర్మన్ వెంకటయ్య, కౌన్సిలర్లు అనంత్‌రెడ్డి, వేదావత్, రామ్‌లక్ష్మణ్, కిశోర్, శ్రీనివాసులు, నరేందర్, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, నవకాంత్, బీఆర్ఎస్వీ నాయకుడు సుదీప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అరవై ఏండ్లలో చేయలేనిది ఆరేండ్లలో చేస్తారా?

- మాజీ ఎంపీ జితేందర్‌రెడ్డి

పోస్టర్ ఆవిష్కరిస్తున్న బీజేపీ నాయకులు

మహబూబ్‌నగర్ అర్బన్, జనవరి 5 : 60ఏండ్ల పాలనలో చేయలేని అభివృద్ధిని ఆరేండ్లలో చేస్తామని కాంగ్రెస్ చెప్పడం హాస్యాస్పదంగా ఉందని మాజీ ఎంపీ జితేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో మాట్లాడుతూ పథకాల పేరుతో ప్రజలను మోసం చేయాలని చూస్తే సహించేది లేదన్నారు. కాంగ్రెస్ పాలనలో దేశం అధోగతి పాలైందని, నేడు రాష్ట్రంలో ఆరు గ్యారెంటీలతో ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నదని విమర్శించారు. పథకాలను పూర్తి స్థాయిలో అమలు చేయాలని లేదంటే ప్రజలే తగిన గుణపాఠం చెబుతారన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించేందుకు వికాసిత భారత్ సంకల్పయాత్ర నిర్వహిస్తునట్లు తెలిపారు. అయోధ్య రామాలయంలో రాముడి విగ్రహ ప్రాణప్రతిష్ఠ రోజు ఇండ్లు, ఆలయాల్లో ఉత్సవాలు నిర్వహించుకోవాలన్నారు. మహబూబ్‌నగర్ పార్లమెంట్ టికెట్‌పై అధిష్ఠానం నిర్ణయం మేరకు కట్టుబడి ఉంటానన్నారు. అనంతరం వికాసిత భారత్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. సమావేశంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పడాకుల బాలరాజు, సత్యం, కృష్ణవర్ధన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, పాండురంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆర్ఎంపీల శిక్షణకు చర్యలు తీసుకుంటాం

ఆర్ఎంతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే యెన్నం

మహబూబ్‌నగర్ మెట్టుగడ్డ, జనవరి 5 : మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు జిల్లాలో ఉన్న ఆర్ఎంపీలకు శిక్షణ విషయమై చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఓ ఫంక్షన్‌హాలో ఆర్ఎంపీలకు న్యూరో వైద్య సేవలపై ప్రొజెక్టర్ ద్వారా న్యూరో ఫిజిషియన్ జీవీకేఆర్ గౌడ్ వివరించారు. ఫిట్స్, పక్షవాతం తదితర నిర్ధారణకు నిపుణులైన వైద్యుల వద్దకు బాధితులను పంపించాలన్నారు. సంఘం భవన నిర్మాణానికి పూర్తి సహకారం అందిస్తామన్నారు. అనంతరం స్వచ్ఛందంగా 30 మంది రక్తదానం చేసినట్లు జిల్లా గ్రామీణ వైద్య సేవకుల సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు శ్రావణ్‌కుమార్ తెలిపారు.

ఆర్టీసీ బస్టాండ్ పరిశీలన

మహబూబ్‌నగర్ టౌన్, జనవరి 5 : మహబూబ్‌నగర్ ఆర్టీసీ బస్టాండ్‌ను శుక్రవారం ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి పరిశీలించారు. బస్టాండ్ వద్ద పండ్లు అమ్ముకునే వ్యాపారుల సమస్యలు తెలుసుకొని వాటిపై డిప్యూటీ ఆర్ఎం బాబునాయక్‌తో చర్చించారు.

ఎస్వీఎస్ మెడికల్ కళాశాల సందర్శన

విద్యార్థులతో ఎస్వీఎస్ దవాఖాన చైర్మన్ రాంరెడ్డి

పాలమూరు, జనవరి 5 : పాలమూరు విశ్వవిద్యాలయ ఎంఎస్‌డబ్ల్యూ విద్యార్థులు శుక్రవారం ఎస్వీఎస్ మెడికల్ కళాశాలను సందర్శించారు. ఈ సందర్భంగా డాక్టర్ జోసెఫ్ విద్యార్థులకు సైక్రాటిక్ సెట్టింగ్ గురించి వివరించారు. అదేవిధంగా డాక్టర్ సునీల్‌కుమార్ కమ్యూనికేబుల్, నాన్ కమ్యూనికేబుల్ డీసీస్, హెచ్ఐవీ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. టీబీ,యాగ్జైటిట్రస్, అతిగా తినడం వివిధ వ్యాధుల గురించి వివరించారు. ఈ సందర్భంగా ఎస్వీఎస్ దవాఖాన చైర్మన్ రాంరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు ఇలాంటి సందర్శనల వల్ల విషయ పరిజ్ఞానం పెరిగి ఉజ్వల భవిష్యత్ ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో గాలెన్న, తులసి, రాజేశ్వరి, అంజలి, మలేశ్, గణేశ్, మహేందర్, మహేశ్వరి, ధనలక్ష్మి, కనకమ్మ తదితరులు పాల్గొన్నారు.

వివరాలు నమోదు చేయాలి

నారాయణపేట టౌన్, జనవరి 5 ప్రజా పాలనలో ప్రజల నుంచి స్వీకరించిన దరఖాస్తులను ఎలాంటి తప్పులు లేకుండా వెబ్‌సైట్‌లో నమోదు చేయాలని కలెక్టర్ శ్రీహర్ష ఆదేశించారు. శుక్రవారం పట్టణంలోని స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌లో కం ప్యూటర్ ఆపరేటర్లకు డాటా ఎంట్రీ నమోదుపై ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ జిల్లాలో ఇప్పటి వరకు 1,45,618 మంది ప్రజాపాలన దరఖాస్తులను వెబ్‌సైట్‌లో నమోదు చేసేందుకు 382 మంది ఆపరేటర్లు ఉన్నారన్నారు. ఈనెల 12 వరకు పూర్తి చేయాలన్నారు. అనంతరం డాటా ఎంట్రీ ఆపరేటర్ల సందేహాలను నివృత్తి చేశా రు. సఖి కేంద్రం నిర్వాహకులు మెరుగైన సేవలు అందించాలని కలెక్టర్ శ్రీహర్ష అన్నారు. శుక్రవారం పట్టణంలోని సఖి సెంటర్‌ను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా కేంద్రంలో రికార్డులను తనిఖీ చేశారు.కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్ పాల్గొన్నారు.

విద్యాప్రమాణాలు పెంపొందించాలి

దేవరకద్ర, జనవరి 5 : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాప్రమాణాలు మరింత పెంపొందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా విద్యాధికారి రవీందర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలల్లో టీపీఎఫ్ ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్‌ను-2024 ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వం అన్ని రకాల మౌలిక వసతులు కల్పించామన్నారు. అనంతరం ఉపాధ్యాయ కాంప్లెస్ సమావేశంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘం నాయకులు బలరాం, నాగేంద్రమ్మ పాల్గొన్నారు.

ఉద్యోగుల నిరసన

మహబూబ్‌నగర్ టౌన్, జనవరి 5 : జిల్లా మైనార్టీ బాలుర-2 గురుకుల కళాశాలలో బాలుడి మృతి ఘటనలో ఇటీవల నలుగురు రెగ్యులర్ ఉద్యోగులను సస్పెన్షన్, ఇద్దరు అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల సర్వీస్‌ను టర్మినేట్ చేసిన విషయం తెలిసిందే. శుక్రవారం న్యూటౌన్‌లోని మైనార్టీ బాలుర-2 గురుకుల పాఠశాల ఆవరణలో గురుకుల ఉద్యోగులు నిరసన తెలిపారు. గురుకుల ఉపాధ్యాయులు, సిబ్బంది అక్రమ సస్పెన్షన్ ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.

సైబర్ నేరాలపై అవగాహన

దామరగిద్ద, జనవరి 5 : మండంలోని కంసాన్‌పల్లిలో విద్యార్థులకు శుక్రవారం దామరగిద్ద పోలీసులు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఐఎస్సై అరుణ్ మాట్లాడుతూ విద్యార్థులు చిన్నప్పటి నుంచే క్రమశిక్షణ అలవర్చుకోవాలని సూచించారు. సైబర్ నేరాలు పెరిగిపోయాయని, అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో పోలీసు కళాబృందం సభ్యులు సురేందర్‌గౌడ్, శేఖర్, లింగన్న, రుఖ్యానాయక్, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

రుణాలు సకాలంలో చెల్లించాలి

ధన్వాడ, జనవరి 5 : సింగిల్ విండోలో వన్‌టైం సెటల్‌మెంట్ ద్వారా రైతుల నుంచి రూ.కోటి10లక్షలు వసూలు చేసినట్లు చైర్మన్ వెంకట్‌రాంరెడ్డి శుక్రవారం తెలిపారు. దీర్ఘకాలిక రుణాల రైతులు ముందుకొచ్చి కడుతున్నారన్నారు.

తాగునీటి వసతి

భూత్పూర్, జనవరి 5 : మండలంలోని తాటికొండ గ్రామంలోని కొత్త ప్లాట్లల్లో శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ నాయకుడు, మాజీ సర్పంచ్ శ్రీధర్‌రెడ్డి తాగునీటి సౌకర్యం కోసం కొత్తగా బోర్ వేయించి, 1000మీటర్ల పైప్‌లైన్‌ను సొంత డబ్బులతో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ సాయికుమార్, బీఆర్ఎస్ నాయకుడు శ్రీధర్‌రెడ్డికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

ఘనంగా ఫ్రెషర్స్ డే

పాలమూరు, జనవరి 5 : జిల్లా కేంద్రం సమీపంలోని జయప్రకాశ్ నారాయణ్ ఇంజినీరింగ్ కళాశాలలో ఎంబీఏ విభాగం ఆధ్వర్యంలో ఫ్రెషర్స్ డే వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ రవికుమార్ ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

EMI PLOTS

★EMI Plots in Jadcherla MUDA Approved Layout. గజం: 8,000/- రూ.లకే, 100 పడకల ప్రభుత్వ హాస్పిటల్‌కి అతి చేరువలో, నెలసరి వాయిదా పద్ధతిలో 10,000/- రూ.లకే ప్లాట్లు పొందవచ్చు. స్పాట్ రిజి||. 7780483434.
NT-314492

PLOT FOR SALE

★మహబూబ్‌నగర్ to నాగర్‌కర్నూల్ హైవే ఫేసింగ్ 300 ఎకరాల డిటిసిపి అప్రూవల్ లేఔట్‌లో 99 నెలల EMI ఫెసిలిటీ కలదు. Marketing Executives కావలెను. Cont: 9133399095
NT-320376

WANTED

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9640400073/9160900024.
NT-319407-All

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/- Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

రిజిస్టర్ల నిర్వహణ తప్పనిసరి

జడ్చర్ల టౌన్, జనవరి 5 : ప్రజాపాలన సందర్భంగా స్వీకరిస్తున్న దరఖాస్తులకు సంబంధించిన రిజిస్టర్లు కౌంటర్లవారీగా పక్కాగా నిర్వహించాలని కలెక్టర్ రవినాయక్ ఆదేశించారు. శుక్రవారం జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని 3, 27వ వార్డుల్లో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. 3వ వార్డులోని సరస్వతినగర్‌కాలనీలో అన్ని కౌంటర్లకు ప్రత్యేక రిజిస్టర్లు ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిషనర్ మహమూద్‌షేక్‌ను ఆదేశించారు. మున్సిపాలిటీ పరిధిలోని 27వ వార్డులో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమాన్ని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి పరిశీలించారు. దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జీనత్ ఫంక్షన్‌హాల్‌లో లూయిస్ బ్రెయిలీ జయంతి వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. కార్యక్రమంలో జెడ్పీసీఈవో జ్యోతి, కౌన్సిలర్లు విజయ్‌కుమార్, రాజు, రహీమొద్దీన్, సతీశ్ తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తు చేసుకోవాలి

దేవరకద్ర, జనవరి 5 : ఆరు గ్యారెంటీ పథకాల కోసం అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో శ్రీనివాసులు సూ చించారు. శుక్రవారం ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజాపాలన కార్యక్రమం మండలంలోని వీర్యానాయక్ తండాలో గ్రామ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సీఎం సందేశం చదివి వినిపించారు. అనంతరం తండాలో ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. కార్యక్రమంలో అధికారులు, నాయకులు ఉన్నారు.

పాలమూరులో..

పాలమూరు, జనవరి 5 : మండలంలోని ఓబులాయపల్లి, ఓబులాయపల్లితండాలో శుక్రవారం తాసీల్దార్ సుందర్‌రాజ్, జ్యోతి దరఖాస్తులను స్వీకరించారు. మండలంలో 554 దరఖాస్తులు వచ్చాయన్నారు.

ఆందోళన వద్దు

కోయిలకొండ, జనవరి 5 : దరఖాస్తుల అందజేతలో ప్రజలు ఆందోళన చెందవద్దని జెడ్పీటీసీ విజయభాస్కర్‌రెడ్డి సూచించారు. శుక్రవారం మండలంలోని ఖాజీపూర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. దరఖాస్తుతోపాటు ఆధార్, రేషన్‌కార్డు జిరాక్స్‌లు ఇస్తే సరిపోతుందన్నారు. సమావేశంలో సర్పంచ్ కల్పన, ఎంపీడీవో జయరాం, ఎంపీటీసీ నిరూపమారాణి పాల్గొన్నారు.

నవాబ్‌పేట మండలంలో..

నవాబ్‌పేట, జనవరి 5 : మండలంలోని రుద్రారంలో తాసీల్దార్ మల్లికార్జునరావు ప్రజాపాలనలో దరఖాస్తులు స్వీకరించారు. అలాగే కేశవరావుపల్లిలో 237, బట్టోనిపల్లితండాలో 165, చెన్నారెడ్డిపల్లిలో 409, మల్లారెడ్డిపల్లిలో 244, రుద్రారంలో 674, కాకర్జాలలో 180, పుర్సంపల్లిలో 207, కొత్తపల్లి తండాలో 300 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి సుధాకర్, ఎంపీడీవో శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ప్రజాపాలన

మక్తల్‌టౌన్, జనవరి 5 : రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో దరఖాస్తుల స్వీకరణ కొనసాగుతున్నది. శుక్రవారం మక్తల్ మండలంలోని కచ్‌వర్, గొల్లపల్లి, ముష్టిపల్లి, ముసలై పల్లి, మదన్‌పల్లి, కొండ దొడ్డి గ్రామాల్లో ప్రజాపాలన కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ జాన్ సుధాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క లబ్ధిదారుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో సద్గుణ, తాసీల్దార్ సువర్ణరాజు, వ్యవసాయ అధికారి మిథున్ చక్రవర్తి, అధికారులు పాల్గొన్నారు.

బాలానగర్ మండలంలో..

బాలానగర్, జనవరి 5 : మండలంలోని పలుగుమీదితండాలో 130, నామ్యాతండాలో 152 దరఖాస్తులను శుక్రవారం స్వీకరించినట్లు తాసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు.

భవన నిర్మాణానికి శంకుస్థాపన

బాలానగర్, జనవరి 5 : మండలంలోని కేతిరెడ్డిపల్లిలో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి శుక్రవారం ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు శంకర్‌నాయక్, సర్పంచ్ రాంరెడ్డి, యాదయ్య ఉన్నారు.

విగ్రహ ప్రతిష్ఠాపన పూజలు

మిడ్జిల్, జనవరి 5 : మండలంలోని వెలుగోములలో లక్ష్మీచెన్నకేశవస్వామి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాల్లో భాగంగా శుక్రవారం యజ్ఞం, హోమం, ధన్యాదివా సం, పుష్పాదివాసం తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించినట్లు ఆలయ కమిటీ చైర్మన్ రఘుపతిరెడ్డి, సర్పంచ్ అంజమ్మ తెలిపారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు నాగేశ్వర్‌గౌడ్, లక్ష్మారెడ్డి, సత్యనారాయణ ఉన్నారు.

జక్లేర్ రైల్వే స్టేషన్ కమిటీలో నలుగురికి చోటు

ఊట్కూర్, జనవరి 5 : మండలంలోని పులిమామిడి గ్రామానికి చెందిన బీజేపీ కార్యకర్తలు నలుగురికి జక్లేర్ రైల్వే స్టేషన్ సమన్వయ కమిటీలో చోటు లభించింది. భారతీయ రైల్వే శాఖ క్షేత్ర స్థాయిలో ప్రయాణికులకు అవసరమైన సదుపాయాలు, సేవలను పెంపొందించేందుకు ఏర్పాటు చేసిన స్టేషన్ సమన్వయ కమిటీలో గ్రామానికి చెందిన మహవీర్, భాస్కర్, నర్సింహ యాదవ్, శ్రీనివాసులను ఎంపికైనట్లు ప్రకటిస్తు శుక్రవారం రైల్వే బోర్డు ఉత్తర్వులను జారీ చేసింది.